A

# పెద్దలకు మాత్రమే

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు
ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్
మొదటి పేజీ
చదువుతున్నారు

చిన్నవాళ్లు చదవ కూడదని మీకు అనిపిస్తే ఇక్కడే చదివేసి ఈ నాలుగు పేజీలు మాగ్‌జైన్ నుంచి వేరు చేసి భద్రంగా వుంచుకోండి. పాఠకుల కోరికపై వారానికో సెంటర్ సెన్సేషన్ అందించాలని నిర్ణయించుకున్నాము. పాఠకుల అభిరుచులకు అనుగుణంగా పెద్దలకు మాత్రమే ప్రత్యేకంగా రాయించి ప్రచురించే కథలు ఇవి.

శాంతిస్వరూప్

# అమి(మృ)త సహనం

సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ 'సెంటర్ సెన్సేషన్'. ఈ కథ నాలుగు పేజీలు కలిపి లాగితే చక్కా వూడి వచ్చేస్తాయి. వాటిని సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైలు చేసుకోవచ్చు.

"రాత్రికి కాస్త తోడు పడుకుంటావుగా ప్లీజ్ తనొక్కతే ఒంటరిగా వుంటుంది"

అమృతరావు అడిగాడు సంజీవిని!

అతని గొంతులో అభ్యర్థన, అసహాయత, ఆప్యాయత ఆఖరికి పరమ శత్రువుచేతకూడా అవుననిపిస్తాయి!

"సరే కానీ"

"కానీ లేదు కాసులేదు నామాట కాదనకు సంజీవి"

"వు అలాగే కానీ నే కాస్తలేటుగా వస్తాను."

సంజీవి స్కూటరెక్కి బయల్దేరాడు!

అమృతరావుకి అరోమేటిక్ ప్లాంట్స్ (సుంగధ ద్రవ్యాలు మొక్కలు) అమ్మే వ్యాపారం వుంది! సుగంధ అతనికున్న అందమైన భార్య!

ఆమెవల్ల అమృతరావుకు అన్నీకల్సి వచ్చినై!

జూబ్లీహిల్స్‌లో బంగ్లా, అయిదారు లక్షల నగదు ఆస్తి! ఓ కారు.

లేనిదల్లా ఒక్కటే ఆ ఆస్తికి వారసుడు.

అమృతరావుకి సుగంధకి జరిగిన పెళ్ళి ఓ చిన్న పరిమళభరిత సుగాధ.

ఒకసారి బంజారా హోటల్లో తన కంపెనీ తయారుచేసే సెంట్లు అత్తర్లు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసాడు అమృతరావు!

సుగంధ సహజంగా సుగంధ ప్రియురాలు!

అక్కడ ఆమె చూపిన అత్తర్ల సెంట్ల వైరైటీకి ఆమె ముగ్దురాలైతే.

ఆమె అందానికి అమృతరావు హతాశుడైనాడు!

"ఇవి ఎలా తయారు చేస్తారు"

సుగంధ అమృతరావు లోతు తెల్సుకుందామని అడిగింది.

"మా ఫ్యాక్టరీకి రండి తెల్సుకుందురుగాని".

అమృతరావు ఆహ్వానించాడు!

అక్కడే కథ మరీ ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఆగని కారులా మలుపు తిరిగింది.

బ్రేకుల్లేకుండా!

సుగంధ అమృతరావు అత్తరు కంపెనీకంటే కొంపగడపలో, కాలిపసుపుతో అడుగు పెట్టింది

ఆ తర్వాత వాళ్ళిద్దరూ ఆరేళ్ళుగా అత్తరూ దూదిలా, అద్దుకుని, హత్తుకుని కాలానికీ, కాపురానికీ పరిమళం పూసారు?

ఆరేళ్ళు రేత్రిళ్ళు పగళ్ళు పరిమళభరితంగా పరిగెత్తాయి

అయినా ఆ ఇంట్లో పసివాడెవడూ కేరుమనలేదు!

ఈ మధ్య అమృతరావు తన వ్యాపారాన్ని విదేశాలకి కూడా విస్తరిస్తున్నాడు!

ఆ వూరూ ఈ వూరూ వెళ్లాల్సివస్తోంది.

అమృతరావు ఇంటి పేరే 'సుగంధ' అని పెట్టాడు.

అది ఆమె మీద తనకున్న ప్రేమకి ఓ మచ్చుతునక!

ఇల్లు పెద్దది ఇల్లాలు అందమైంది!

కాని కావల్సిన లోటు అతన్ని వెరుకు పిప్పిని బయటకితీసే వెరుకు రసం బండిలా సలుపుతోంది.

కొన్ని అంతే

ఇంట్లో ఫ్రిజ్, ఏసి, వి.సి.పి, రేడియోగ్రాం, అన్నీ వుండీ కరెంటు లేనట్టు ఎప్పుడొస్తుందో తెలీనట్టు!

సంజీవి అమృతరావుకి ఆరోప్రాణం

కేవలం వ్యాపారంలోనే!

అతను బాంకులో ఫారిన్ ఎక్స్చేంజ్ డిపార్ట్‌మెంటులో పని చేస్తున్నాడు.

అమృతరావు వ్యాపారం మీద వూరొదిలి వెళ్తున్నప్పుడు సుగంధ ఒంటరిగా వుండలేదు.

అదీ అతని దిగులు.

ఏ వూరెళ్లినా ఇంటికిఫోను చేసి మాట్లాడి,

రాత్రికి ఫోన్లో ముద్దిచ్చికాని పడుకోడు.

**సెంటర్ సెన్సేషన్**

**ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు**

**సుగంధకీ ఆ తృప్తి ఆనందాన్నిస్తోంది!**

సంజీవి అమృతరావు చాలా విషయాల్లో కల్సి భాగాలు పంచుకున్నారు!

మందులో, ... ల్లో వేగావచ్చిన లాభాల్లో బాగా దగ్గరయ్యారు.

'ఒరే అన్నయ్' అని సంజీవి—

''సంజీవీ రారా'' అని అమృతరావు పిల్చుకోవటం పరిపాటైంది?

ఒకటి రెండురోజులకైతే అమృతరావు బయటకెళ్తే, సుగంధతో ఫోన్లో రాత్రిళ్ళు ధైర్యం చెప్పేవాడు.

ఈసారి వారంపైగా వుండాల్సివస్తోంది!

అందుకే అడిగాడు సంజీవిని అమృతరావు.

రాత్రిళ్ళు తోడుండమని!

సంజీవికి భార్యా పిల్లలూ వేరేవూళ్లో వున్నారు. అతన్ని పనిష్మెంట్‌మీద ఈవూరు ట్రాన్స్‌ఫర్ చేసారు. మళ్ళీ తన వూరికే ట్రాన్స్‌ఫర్ ట్రై చేస్తున్నాడు.

పలుకుబడి పరపతిగల అమృతరావుని ఆశ్రయించిందుకే ఎవరు పెట్టిందే, **బియ్యం వుడికేది ఒకందుకే అయింది?**

**సుగంధకి** చెప్పి సంజీవిని ఒప్పించి, **బయల్దేరాడు అమృతరావు!**

**అత్తర్లు అమ్మడానికి!**

''పక్క పై గదిలో వెయ్యమంటారా?''

**సుగంధ** భోజనం అయింతర్వాత **వెండి పళ్ళెంలో తమలపాకులు,** వక్కపొడి, దాసించెక్క, ద్రాక్షపళ్ళు **అందిస్తూ అడిగింది, సంజీవిని!**

''ఎక్కడైనా పర్వాలేదు. నేను **పుస్తకం చదువుకుంటూ పడుకుంటాను. లైటార్పటం మర్చిపోతే ఏమనుకోవద్దు''**

సంజీవి వెనకవైపు **బాల్కనీలో** అల్యూమినియం ఈజీచైర్లో కూర్చొని పుస్తకం చేత్తోపట్టుకుని అన్నాడు.

''నేను పడుకుంటున్నాను''

సుగంధ గాలికి చెప్పినట్టు చెప్పి వెళ్లినా, ఆమె పొదువాటి వాలుజడలోని సంపెంగవాసనలు ఆ బాల్కనీని దాటి వెళ్ళలేదు.

తలుపు ఓరగా వేసి బెడ్‌లైట్ వేసి సుగంధ ఫోంబెడ్‌మీద వాలింది ఒంటరితనం తోడుగా.

బాల్కనీలో సంజీవి పుస్తకం చదువుతూ అలా అలవోకగా కళ్ళుమూసుకున్నాడు. అతని గుండెలమీద సంగం తెరిచిన పుస్తకం 'రాతిమేఘం' రెపరెపలాడుతోంది.

గడియారం పన్నెండు గంటలు కొట్టింది రెండు గుండెల **లయకి** గుర్తుగా.

ఆకాశం నగ్నంగా నిలబడింది!

నుదుట, రతికేళికి **వెదిరిన**

**61 వ పేజీ చూడండి**



## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు

**56 వ పేజీ తరువాయి**

తిలకంలా చవితినాటి చంద్రుడు, విరహానికి వుడుపులు బరువై విడిచేసిన చీరమీద అద్దాల తళుకుల్లా మినుకుమంటున్న నక్షత్రాలు!

గాలిమత్తుగా, మంద్రంగా తూగుతోంది.

తోడుగా తల ఊపుతున్న పొడవాటి అశోకచెట్లు!

బాల్కనీలోకి మట్టెల చప్పుడు, గాజుల గలగలకి లయకల్పింది.

గుండెలమీద రెపరెపలాడుతున్న 'రాతిమేఘం' మూత పెట్టింది పక్కగా!

తోడుగా తెచ్చిన మెత్తటి ముఖమల్ దుప్పటి గుండెలదాకా కప్పింది సుగంధ.

"చలిగా వుంది"

సుగంధ పలుకుల్లోనూ పరిమళం ప్రసరించింది!



"ఆ వరిగావుంది బాగా"

సంజీవి నిజాన్ని ఒప్పుకున్నాడు మొత్తటి దుప్పటి కప్పుకున్నాడు.

ఆ దుప్పటికి ఘుమఘుమలాడే అత్తర్ రాసి వుంది.

"లోపల వెచ్చగా వుంటుంది"

సుగంధ తక్కువగా మాట్లాడితే, ఎక్కువగా అర్ధమవుతుంది మేలుజాతి అత్తరు పరిమళంలా!

"ఈ అత్తరు చాలా బాగుంది"

సంజీవి బాల్కనీలోంచి లేస్తూ అన్నాడు.

"అత్తరు అందని చందమామ చందంకాదు ఆనందించడమేకాదు ఆస్వాదించాలి అందుకు రాతిమేఘాలు పనికిరావు"

సుగంధ నడిచివెళ్ళింది పరిమళం బాల్కనీలో నింపి. లైటారేసాడు సంజీవి!

"సంపంగి కొమ్మకే వున్న సువాసనిస్తుంది అదే దాని సార్ధకతకాదు"

తనలో తాను అనుకుంటూ కదిలాడు?

వారం రోజులపాటు

ఆ తర్వాత బాల్కనీలో లైటూ వెలగలేదు.

సుగంధ పరిమళం పరవశించలేదు!

*  *  *

"కంగ్రాట్స్ సంజీవి"

అమృతరావు మూడేళ్ళ తర్వాత సంజీవితో అన్నాడు!

"థాంక్యూ బ్రదర్"

షేక్‌హేండ్ ఇస్తూన్న సంజీవి కళ్ళు ఆనందంతో మెరిసాయి!

ఆ మెరుపు వెనకాల ఏదోశంక! భయం!

సంజీవి కీమధ్య అమృతరావు అంతగా కలవటంలేదు!

అయితే అతను శతవిధాల ప్రయత్నిస్తున్న ట్రాన్స్ఫర్ ఆర్డర్స్ రెండురోజుల్రకితం చేతికందాయి!

అసలిక ట్రాన్స్ఫర్ రాదనుకుని నిరాశపడ్డ సంజీవికిది.

అనుకోని వరంలా అందింది!

అయితే అతనికర్ధంకాని విషయం ఒకటుంది!

అమృతరావు కీవిషయం ఎలా తెల్సు?

తాను దాచిన విషయం తెల్సా?

సతమతమవుతున్న సంజీవిని అమృతరావు కుదిపి

"రాత్రికి నువ్వు మా ఇంట్లో డిన్నర్‌కొస్తున్నావ్.

ఓ విధంగా ఫేర్‌వెల్ పార్టీ అనుకో"

నవ్వుతూ అన్నాడు? అమృతరావు!

"ఏ...ఎందుకు వద్దులే అన్నాడు" నసిగాడు.

"అదేంకుదర్దు సుగంధకూడా రమ్మంది ఇంకో గెస్ట్ వస్తున్నాడు"

బలవంతంచేసి వెళ్ళాడు అమృతరావు!

సంజీవికి ప్రాణ సంకటంగా వుంది!

గిల్టీ కాంషస్ వెళ్తే పట్టు పడ్తాడా?

వెళ్ళకపోతే అనుమాన పడ్తాడా?

ఆలోచనతో సతమతమవుతూ సాయంత్రం ఎనిమిదింటికి

అమృతరావు ఇంటికి చేరుకున్నాడు!

ఒక్కక్షణం రక్తం గడ్డకట్టుకుపోయింది సంజీవికి!

నాలుగైదు కార్లు ఆగివున్నాయి! అందులో ఒకటి తనబాంకు జనరల్ మానేజర్‌ది!

గతుక్కుమన్న గుండెతో మరో అడుగేసాడు!

మెదడు మొద్దుబారింది!

గేటు పిల్లర్ (స్థంభం) లో వుండాల్సిన ఇంటిపేరు 'సుగంధ' అన్న చలువరాయి లేదు .

మరో అడుగువేసి గుండెగుప్పెట్లో పట్టుకున్నాడు.

ఎదురుగుండా—

అమృతరావు ప్లస్ సుగంధ నవ్వుతూ సాదారంగ ఎదురుచూస్తూ ఆహ్వానిస్తున్నారు!

సుగంధ పరిమళాలు చిమ్ముతూ చిర్నవ్వులు ఒలకబోస్తోంది పట్టుచీరెలో ఆమె పొట్ట కొంచెం ఎత్తుగా కళకళలాడుతోంది.

డిన్నర్ టేబిల్ దగ్గర పరిచయాలు జరుగుతున్నాయి.

సంజీవికి, సంజీవని మొక్క అవసరం అయ్యేటట్లుంది?

అమృతరావుని అందరూ 'కంగ్రాట్స్' చెప్తున్నారు.

అమితమైన ఆనందంతో అతను థాంక్స్ చెప్తున్నాడు!

బాంకు జనరల్ మేనేజర్‌కి సంజీవిని పరిచయం చేసాడు అమృతరావు.

"యస్ ఐనో! ఎమోయ్ ఆర్యూ హాప్పీ నీ హోంటౌన్‌కి వేయించాను. భార్యపిల్లల్తో కులాసాగా వుండు. యూషుడ్‌బీ థాంక్‌ఫుల్‌టు అమృతరావ్"

అంటూ ఆయన డిన్నర్ టేబిల్ దగ్గరికి నడిచాడు!

సంజీవి కప్పుడు అర్ధమైంది తన ట్రాన్స్ఫర్ ఎందుకంత త్వరగా

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు
ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్ కథ
నాల్గవ పేజీ
చదువుతున్నారు
ఈ పేజీ అయిపోగానే
మాగ్‌జైన్ నుంచి
పేజీలు తొలగించి
మీ సెంటర్ సెన్సేషన్
కలెక్షన్ ఫైలులో
వేసుకోండి.

వచ్చిందో!

అమృతరావు అంతటి సమర్ధుడు మరీ.

సుగంధ ఆయాసంతో ఓ చోట కూర్చుండిపోయింది! అతిధులు వెళ్తున్నారు.

సంజీవికూడా వెళ్ళటానికి లేచాడు. సుగంధ దాకా వెళ్ళి చూపులు కలపలేక కళ్ళుదించి 'వెళొస్తానండీ' అన్నాడు.

"వుత్తరాలురాస్తూండండి" అంది నమస్కరిస్తూ సుగంధ.

అమృతరావు, బయటకొస్తున్న సంజీవి భుజం మీద చెయ్యివేసి పక్కకు డ్రాయింగ్ రూంలోకి తీసుకెళ్ళాడు.

"నీ రుణం ఈ జన్మకి తీర్చుకోలేను అమృతరావు నాకాపురం కాపాడావ్ అన్నాడు సంజీవి అమృతరావుచేతులు పట్టుకుని. అమృతరావు నవ్వుతూ సంజీవిని దగ్గరికి లాక్కుని గుండెలకు హత్తుకుని అలాగే గుమ్మందాకా కలిసినడిచాడు! తలుపు పక్కగా ఒక్కక్షణం ఆగాడు సంజీవి.

ఎప్పటిలాగే ఆ తలుపుకి కుడిపక్కగా అమృతరావు అన్న నేంప్లేటు ఒకే మేకు ఆధారంగా ఒరిగి వేలాడుతోంది.

అమృతరావు సందిటి విడిపించుకుని సంజీవి ఆ నేంప్లేటుని రెండో మేకుకి సరిగ్గా తగిలించి, చేత్తో దానిమీదున్న దుమ్ము తుడిచి, అమృతరావు వంక చూసాడు!

"నాపేరు నిలబెట్టావ్ సంజీవి" ఆ పదాలు పెదాలు పలుకలేదు. మనసు లోతుల్లోంచి మార్మ్రోగింది.

అమృతరావు సంజీవి భుజంతట్టి షేక్ హేండ్‌కి చెయ్యిచాచాడు! అప్పటిదాకా సంకోచంతో శంకతో,

అనుమానంతో, విలవిలలాడుతున్న సంజీవి సంతృప్తిగా రెండు చేతులూ కల్పి కరచాలనం చేసాడు.

ఇరువురి హృదయాలు వర్షించిన మేఘాల్లా తేలికైనాయ్.

ఈ సంతోషానికి చిహ్నంగా.

మబ్బులు తొలిగిన ఆకాశంలోని నక్షత్రాల్లా.

దూరంగా హాల్లో సోఫాలో కూర్చున్న సుగంధ నయన నక్షత్రాలు తళుక్కుమన్నాయి.

**వచ్చేవారం**
**మరో సెంటర్ సెన్సేషన్ ***